# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 15-11-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో జరిగే బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు.**

2. **ప్రపంచ డేటా సెంటర్‌గా విశాఖపట్నం మారనుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**

3. **దేశంలో వేగంగా విస్తరిస్తున్న గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా మారుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.**

4. **సీఐఐ సదస్సులో భాగంగా రెండో రోజు 17 వేల 8 వందల కోట్ల రూపాయల మేర పర్యాటక పెట్టుబడులు రానున్నాయని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.**

5. **ఆదివాసీ హక్కుల రక్షణకు బిర్సా ముండా పోరాటాలు స్ఫూర్తి నింపాయని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు.**

========================

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో ఈరోజు పర్యటిస్తారు. ఈ మధ్యాహ్నం జరిగే ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా 9 వేల 700 కోట్ల రూపాయలతో వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, అభివృద్ధి పథకాలకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని వివరించారు.

--------------------------

ప్రపంచ డేటా సెంటర్‌గా విశాఖపట్నం మారనుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖపట్నంలో జరుగుతున్న భారత పరిశ్రమల సమాఖ్య – సీఐఐ సదస్సులో రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రేమాండ్ గ్రూప్ 1201 కోట్ల రూపాయల పెట్టుబడులతో రాష్ట్రంలో మూడు ప్రాజెక్టులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందాలతో యవతకు ఉద్యోగాలు వస్తాయని నారా చంద్రబాబు నాయుడు పేర్కొంటూ..

వాయిస్.. 40 సెకన్లు

--------------------------

రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. విశాఖపట్నంలో నరెడ్కో ప్రాపర్టీ ఫెస్ట్ – 2025ను ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్థిరాస్తి రంగానికి మంచి రోజులు వచ్చాయని చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వరకు స్థిరాస్తి వ్యాపార రంగం దినదినాభివృద్ధి చెందుతోందని అయన్నపాత్రుడు పేర్కొన్నారు.

-----------------------------

విజయవాడ విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ నుంచి సింగపూర్‌కు ప్రయాణించే ఇండిగో సర్వీస్‌ను ఆయన ఈరోజు పునః ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సర్వీసులు వారంలో మంగళవారం, గురువారం, శనివారాల్లో నడుస్తాయని శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు చెబుతూ..

వాయిస్...27 సెకన్లు

-----------------------------

దేశంలో వేగంగా విస్తరిస్తున్న గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా మారుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ–2024 గేమ్ ఛేంజర్‌గా నిలవనుందని చెప్పారు. 5 లక్షల 22 వేల 4 వందల 71 కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని, దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరిస్తూ...

వాయిస్... 30 సెకన్లు

-----------------------------

విశాఖపట్నంలో జరుగుతున్న భారత పరిశ్రమల సమాఖ్య – సీఐఐ సదస్సులో భాగంగా రెండో రోజు 17 వేల 8 వందల కోట్ల పర్యాటక పెట్టుబడులు రానున్నాయని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో 104 ఎమ్ఓయులు చేసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఒప్పందాల ద్వారా ప్రత్యక్షంగా 32 వేల 206, పరోక్షంగా 56 వేల 670 మందికి ఉపాధి లభించనున్నట్లు వివరించారు. తొలిసారిగా 18 వందల 60 కోట్ల రూపాయల విలువైన పర్యాటక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఎంవోయూలపై సంతకాలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. తద్వారా 12 వేల 500 ఉద్యోగాలు వస్తాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

-----------------------------

ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరం 4వ రోడ్డులోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాఠశాల వద్ద స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పేర్కొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్టాండ్ పరిసరాల్లో ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను

అధికారులు, సిబ్బంది తొలగించి శుభ్రం చేశారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది రీజనల్ మేనేజర్ వరప్రసాదరావు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతిజ్ఞ చేయించారు.

---------------------------

ఆదివాసీ హక్కుల రక్షణకు బిర్సా ముండా పోరాటాలు స్ఫూర్తి నింపాయని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో జిల్లా నాయకులతో కలిసి ఆమె బిర్సా ముండా చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. 22 ఏళ్ళ వయసులోనే బ్రిటిష్ వలస పాలనకు, అణచివేసే విధానాలకు వ్యతిరేకంగా నిలబడి, నీరు, అడవి, భూమి హక్కులను కాపాడేందుకు బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించి వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు.

---------------------------

కృష్ణాడెల్టా పరిధిలో రైతులు రబీలో ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని కష్ణా డెల్టా చీఫ్ ఇంజనీరు బి.రాంబాబు తెలిపారు. సాగు, తాగు నీటి అవసరాలకు మొత్తంగా 228 టిఎంసిలు కావలసి ఉందని, కృష్ణాడెల్టా పరిధిలో 158 టిఎంసిల నీరు మాత్రమే అందుబాటులో ఉందని ఒక ప్రకటనలో తెలిపారు. రబీలో పంటలకు అందించేందుకు నీరు అందుబాటులో లేనందున రైతులు ఆరుతడి పంటలనే సాగు చేసుకోవాలని కోరారు. పులిచింతల రిజర్వాయర్ నీటితో 2026 జూన్ మొదటి వారంలోనే తాగు నీటి అవసరాలతో పాటు, ఖరీఫ్ పంటకు నీరు విడుదల చేసేలా తగుచర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల లోపు నమోదు అవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, శ్రీ సత్యసాయి, నంద్యాల, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 17 డిగ్రీల లోపు నమోదు అవుతున్నాయి.

ఇదిలా ఉండగా ఈ నెల 17, 18 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది.

=====================